క్లుప్తంగా

కోటిలింగేశ్వరుడికి ఆరుద్ర పూజలు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో గల దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారికి ఏకరుద్రాభిషేక పూజలు నిర్వహించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. పరమశివుడి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా శివలింగానికి పాలాభిషేకం చేసి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేయగా, నిర్వాహకులు అన్నదానం చేశారు.

ఎస్‌ఎఫ్‌ఐ మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

వనపర్తి: ఖమ్మం జిల్లా కేంద్రంలో ఈ నెల 25, 26, 27 తేదీల్లో జరిగే ఎస్‌ఎఫ్‌ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల వాల్‌పోస్టర్లను శనివారం జిల్లా కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ.. రాష్ట్రంలో రూ.10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎదిగిందన్నారు.ఎస్‌ఎఫ్‌ఐ మహాసభలకు మేధావులు, సామాజిక వేత్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆదిల్, వెంకట్, సోహెల్, దేవన్ష్, మాసుమ్, గోవింద్ ఉన్నారు.

గోపాల్‌పేటలో పారిశుద్ధ్య పనులు

గోపాల్‌పేట: మండల కేంద్రంలో శనివారం వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుంచి బస్టాండు వరకు రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేశారు. తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద ఎస్‌ఐ నరేష్‌కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలు, రోడ్డు వెంట బస్టాండు వరకు చెత్తను తొలగించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పాన్‌గల్: మండల కేంద్రంలో ఈనెల 8న నిర్వహించే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మోష, ఉపాధ్యక్షుడు శ్రీరామ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని రాయినిపల్లి, చిక్కేపల్లి గ్రామాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏఐటీయూసీ పోరాటం వల్ల దేశంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందన్నారు. సంక్షేమ బోర్డులో 18 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. జిల్లా మహాసభల అనంతరం ఈనెల 21, 22వ తేదీల్లో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సంఘం రాష్ట్ర నాల్గో మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

వనపర్తి రూరల్: మండలంలోని చిమనగుంటపల్లికి చెందిన గోర్ల వెంకటయ్య ఆకస్మికంగా మృతి చెందాడు. అతడు వనపర్తి పట్టణంలోని కేడీఆర్ కాలనీలో ఉన్న ఏబీ హాస్టల్‌లో ఉంటూ చదువుకున్నాడు. స్నేహితుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న హాస్టల్‌లో ఉండి చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.43 వేలు పోగు చేశారు. ఏబీ హాస్టల్ పూర్వ విద్యార్థుల తరఫున గోర్ల క్రాంతికుమార్, కె గోవిందు, ద్యారపోగు రవిప్రసాద్, గందం ప్రసాద్, గంధం రాజు కలిసి శనివారం గ్రామంలో స్నేహితుడి చిత్రపటానికి నివాళుర్పించి, మృతుడి భార్యకు నగదు అందజేశారు.

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

వనపర్తి రూరల్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని పెద్దగూడెంలో సోమవారం అంతర్రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7న ఈ పోటీలు నిర్వహిస్తామని, గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.40 వేలు, రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ.20 వేలు, నాల్గో బహుమతి రూ.10 వేలు అందజేస్తామని వారు తెలిపారు.

డ్రెయినేజీలో పడి వ్యక్తి మృతి

వనపర్తి రూరల్: జిల్లాకేంద్రంలోని రామ థియేటర్ సమీపంలో ఉన్న డ్రెయినేజీలో పడి ఓ వ్యక్తి శనివారం మృతిచెందినట్లు పట్టణ ఎస్‌ఐ హరిప్రసాద్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. పట్టణంలోని ప్యాటగడ్డకు చెందిన వనం శ్రీనివాసులు (50) డ్రైవర్‌గా పనిచేసేవాడని.. కొంతకాలంగా తాగుడుకు బానిసయ్యాడు. ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఇంటి ఎదుట ఉండే రాజు డ్రెయినేజీలో ఉన్న వ్యక్తిని గుర్తించి భార్యకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేసుకొని ఆస్పత్రికి తీసుకెళ్లగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. భార్య వనం యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పట్టణ ఎస్‌ఐ వివరించారు.

బడుగుల ఆశాజ్యోతి జగ్జీవన్‌రాం


కొత్తకోట చౌరస్తాలో జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి, నెట్‌వర్క్: దేశ తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రాం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అధికారులు, ప్రజాప్రతినిధులు, పలువురు వక్తలు కొనియాడారు. శనివారం జగ్జీవన్‌రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాల వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల రాజ్యాధికార పితామహుడిగా పేర్కొంటూ దేశానికి జగ్జీవన్‌రామ్ చేసిన సేవలను కొనియాడారు.

➪ కొత్తకోట పట్టణంలోని చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి అధికారులు, వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య, పల్లెపాగు ప్రశాంత్, కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీను, డాక్టర్ పీజే బాబు, బోయేజ్, వామన్‌గౌడ్, విశ్వేశ్వర్, గుంత మౌనిక, బీచుపల్లియాదవ్, అయ్యన్న, గాడీల ప్రశాంత్, శ్రీను జేసీబీ రాములు, మిషేక్, పెంటన్న, శ్రీను, రవీందర్‌రెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

➪ అమరచింత పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహనికి దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అబ్రహం, భాస్కర్, కుతుబ్, శ్యాంసుందర్, సాలు, వినోద్, లక్ష్మీనారాయణ, లచ్చన్న పాల్గొన్నారు.

➪ ఖిల్లాఘనపురం మండలంలోని అప్పారెడ్డిపల్లిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గౌరిపాక లక్ష్మయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండు వద్ద జగ్జీవన్‌రాం చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అంబేడ్కర్ విగ్రహానికి గ్రామస్తులతో కలిసి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో మల్లేష్, కృష్ణయ్య, నిరంజన్, నరసింహ, అంజనేయులు, జగన్, బంగారయ్య, సైదులు, వెంకటయ్య, నాగయ్య, బాబు, రాఘవేందర్, సత్తి తదితరులు పాల్గొన్నారు

➪ పెబ్బేరు మండలంలో కాంగ్రెస్ నాయకులు జగ్జీవన్‌రాం చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

➪ గోపాల్‌పేట మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో నాయకులు బాబు జగ్జీవన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


గోపాల్‌పేటలో..


పెబ్బేరులో..


అప్పారెడ్డిపల్లిలో..


అమరచింతలో..

కొనసాగుతున్న కోదండరామస్వామి ఉత్సవాలు


వెంకటాపురంలో కోలాటం ఆడుతున్న భక్తులు

వనపర్తి రూరల్: మండలంలోని పెద్దగూడెంలో కోదండ రామస్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం ఆలయంలో నిత్య హోమం నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు నిర్వహించి పూజలు చేశారు. ప్రభ (చిన్న రథానికి) భక్తులు పూజలు నిర్వహించి ఊరేగించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

శ్రీరంగాపురం మండలంలో..
వెంకటాపురం గ్రామంలోని కోదండ రామస్వామి ఆలయంలో శనివారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సీతాసమేతుడైన శ్రీరాముడి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో తీసుకెళ్లి భక్తులు రథంలో ఉంచారు. రథశాల నుంచి ప్రారంభమైన రథోత్సవం తిరిగి రథశాల వరకు భక్తులు గోవిందనామస్మరణ మధ్య భక్తిశ్రద్ధలతో ఊరేగించారు.


రథాన్ని లాగుతున్న భక్తులు

33/11 సబ్‌స్టేషన్ మంజూరు



కొత్తకోట రూరల్: మండలంలోని రాయిణిపేట శివారులో రూ.3.19కోట్ల వ్యయంతో 33/11కేవీ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు గ్రామస్తులు భాస్కర్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సురేందర్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్ తెలిపారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి రాయిణిపేటను దత్తత తీసుకున్నారని, గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. గ్రామ శివారులో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు ఇది వరకు చేసిన విజ్ఞప్తి మేరకు, సబ్‌స్టేషన్ మంజూరు చేశారని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. సబ్‌స్టేషన్ మంజూరైనట్లు ప్రొసీడింగ్ కాపీని శనివారం ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి గ్రామస్తులకు అందజేశారు.

బీజేపీ బలోపేతానికి కృషి



కొత్తకోట రూరల్: బీజేపీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయరెడ్డి అన్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా చిన్న గుంట రాములు, చెరువు రాములు, ప్రధాన కార్యదర్శులుగా చిట్యాల దత్తాత్రేయరెడ్డి, చుక్కా మధు, కోశాధికారిగా సింగారం కర్ణాకర్, కార్యవర్గ సభ్యులుగా చింతల వెంకటేష్, బాల రాజు, కావలి ఆంజనేయులు, కొంటెమోని యాదగిరి, యువ మోర్చా అధ్యక్షుడిగా రుక్మారెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడి కావలి అశోక్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కావలి సరస్వతి, గిరిజన మోర్చా అధ్యక్షుడిగా హనుమంతు నాయక్ నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ముప్పరి చెన్నయ్య, రాంనరేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీతారాముల కల్యాణం


ఆత్మకూర్‌లో ఎదుర్కోళ్ల సేవలో పాల్గొన్న భక్తులు


అమరచింతలో ముస్తాబైన రామాలయం

ఆత్మకూర్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఆదివారం నిర్వహించే సీతారాముల కల్యాణోత్సవానికి ఆత్మకూర్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏర్పాట్లు చేశారు. కల్యాణోత్సవంలో భాగంగా పందిరి, హోమం, అభిషేకం, ఎదుర్కోళ్ల కార్యక్రమాలను ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం మధ్యాహ్నం 12:15 గంటలకు పుశ్యమి నక్షత్రయుక్త అభిజిత్ లగ్న శుభపుష్కరాంశమున సీతారాముల కల్యాణోత్సం జరుగుతుందని వేదపండితులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీధర్‌గౌడ్, గాడి లక్ష్మీనారాయణ, డాక్టర్ విజయ్‌కుమార్‌గౌడ్, కుర్మన్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరచింత: పట్టణంలోని భక్త మార్కండేయ ఆలయ ఆవరణంలోని సీతారాముల కల్యాణం జరిపించేందుకు ఏర్పాట్లు చేశారు. ఉత్సవంలో పాల్గొనే భక్తులకు పట్టణానికి చెందిన ప్రముఖ జరీ చీరల వ్యాపారి మహంకాళి శ్రీనివాసులు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపడుతున్నారు.

కొత్తకోట: పట్టణంలో రాఘవేంద్రస్వామి, కోట్ల ఆంజనేయస్వామి ఆలయాల్లో నిర్వహించే సీతారాముల కల్యాణ మహోత్సవానికి భక్తులు తరలిరావాలని నిర్వాహకులు కోరారు.

ఇందిరమ్మ నమూనా ఇల్లు పరిశీలన


ఇందిరమ్మ ఇంటి నమూనాను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నమూనాను శనివారం వనపర్తి శాసనసభ్యుడు తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రజలు సందర్శించి, ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చని ఎమ్మెల్యే అన్నారు. వారితోపాటు డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

బాలుడి అదృశ్యం

వనపర్తి రూరల్: 13 ఏళ్ల బాలుడు ఈ నెల 3 నుంచి కనిపించడం లేదని తల్లి మద్దమ్మ ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదు చేశామని వనపర్తి రూరల్ ఎస్‌ఐ జలంధర్‌రెడ్డి తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. మండలంలోని కడుకుంట్ల గ్రామానికి చెందిన మద్దమ్మకు చెందిన 13 ఏళ్ల కుమారుడు ఈ నెల 3 నుంచి కనిపించడం లేదన్నారు. బంధువులు, చుట్టు పక్కల తెలిసిన వారి వద్ద వెతికినా.. ఆచూకీ లభించకపోవడంతో బాధితుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

పైపులైన్ లీకేజీకి మరమ్మతు చేపట్టరా?


పైపులైన్ లీకేజీతో వృథా అవుతున్న నీరు

పాన్‌గల్: వేసవి కాలం దృష్ట్యా తాగునీటిని పొదుపుగా వాడుకోవాలని ఒక పక్క అధికారులు, పాలకులు చెబుతున్నా.. క్షేత్ర స్థాయి సిబ్బంది నిర్లక్ష్యంతో చిన్న, చిన్న మరమ్మతులు చేపట్టకపోవడంతో నీరు వృథా అవుతోంది. మండలంలోని దావాజిపల్లి గ్రామంలో తాగునీటి బోరు పైపు లీకేజీ అవుతూ పైపుకు పాకర పట్టి కొంతకాలంగా నీరు వృథా అవుతోందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేపట్టి నీరు వృథా కాకుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి


నిరసన తెలుపుతున్న ముస్లిం నాయకులు

వనపర్తిటౌన్: వక్ఫ్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి దేశంలో ముస్లింలను దెబ్బకొట్టేందుకు బీజేపీ ప్రణాళిక రూపొందించుకొందని వక్ఫ్ బోర్డు సభ్యులు రఫీక్, సలీం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సమీపంలో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వక్ఫ్ బిల్లు ప్రవేశ పెడితే మస్జీద్, ఖబ్రస్థాన్, మదరసాలు, దర్గాలను స్వాధీనం చేసుకుంటారని ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్‌లో ఆమోదించిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బిల్లు అమలుతో ముస్లింల హక్కులు హరించి, ఆర్థికంగా దెబ్బతీసేందుకు అడుగులు వేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ దేశంలో హిందూ, ముస్లింల మధ్య గొడవలు పెట్టి రాజకీయాలు చేస్తుందని, మత రాజకీయాలు పక్కన పెట్టి అభివృద్ధి వైపు అడుగులు వేయాలని హితవు పలికారు. వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునే వరకు ముస్లింలు ఐక్యతతో శాంతియుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రీష్మా, ఇర్ఫాన్, వసీం, జహంగీర్, ఆయూబ్, ఖాజా, అస్లాం, ఫహీం, హమీద్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

‘సీతమ్మ’కు నాయకుల శుభాకాంక్షలు


సీతమ్మను సన్మానిస్తున్న అమరచింత కాంగ్రెస్ నాయకులు

కొత్తకోట రూరల్: బాలల సంరక్షణ హక్కుల కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్‌గా ఇటీవలే నియమితులైన మాజీ ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డిని శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సీసీ కుంట మండలంలోని పర్కాపూర్‌లోని ఆమె నివాసంలో కలిసి పూలబొకేను ఇచ్చి శాలువాలతో సత్కరించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కుమారులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సీతమ్మకు సీఎం రేవంత్‌రెడ్డి సముచిత గౌరవం కల్పించారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, పి.కృష్ణారెడ్డి, ఎస్‌జే బోయేజ్, డాక్టర్ పీజే బాబు, శ్రీనివాస్‌రెడ్డి, శరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్: రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్‌గా నియమితులైన కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు అభినందించారు. శనివారం పర్కాపురంలోని ఆమె నివాసంలో సీతమ్మను ఆత్మకూర్ మండల కాంగ్రెస్ నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, ఎస్టీడీ శ్రీనివాసులు, అశోక్‌రావు, శ్రీనివాసరావు, గాలిపంపు శ్రీను, కోట్ల వెంకటేష్, తిరుపతయ్యగౌడ్, బుచ్చన్న, కుమార్, వడ్డెవెంకటన్న, చింతలన్న, రవి తదితరులు ఉన్నారు.

అమరచింత: కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డిని అమరచింత మండల కాంగ్రెస్ నాయకులు శనివారం కలిసి సత్కరించారు. నియోజక వర్గ అభివృద్ధితో పాటు పార్టీ అభ్యున్నతికి పాటుపడుతున్న ప్రతి ఒక్కరిని ఆదరించి వారి అభ్యున్నతికి చేయూత నివ్వాలని కోరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు తిరుమలేష్, మహంకాళి విష్ణు, జుబేర్ అహ్మద్, విష్ణుయాదవ్, దేవరకొండ మోహన్, మన్నన్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలకు విరాళం అందజేత


విరాళం అందజేస్తున్న రావుల కర్ణాకర్‌రెడ్డి

కొత్తకోట రూరల్: మండలంలోని కనిమెట్టలో నిర్వహించే శ్రీరామనవమి వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల కర్ణాకర్‌రెడ్డి తనవంతు సహాయంగా రూ.3లక్షలు విరాళాన్ని గ్రామస్తులకు అందజేశారు. గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సూచన మేరకు విరాళం అందించానని, శ్రీరామ నవమి వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పి.కృష్ణారెడ్డి, మేస్త్రీ శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, బీచుపల్లియాదవ్, చంద్రశేఖర్‌రెడ్డి, మన్యం, గోకరయ్య తదితరులు ఉన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి..
కొత్తకోట: పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న హరిహర పుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ నిర్మాణంలో భాగంగా గర్భాలయ పిల్లర్ నిర్మాణానికి దేవరకద్ర పట్టణ వాస్తవ్యులు, అయ్యప్ప భక్తుడు కరణం లక్ష్మీకాంతరావు దంపతులు రూ.2,51,116 విరాళం ఆలయ అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు బ్రహ్మశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి, ధూపం నాగరాజు, లింగేశ్వర్, పొగాకు అనిల్ కుమార్, లక్ష్మి నారాయణ దాతకు ధన్యవాదాలు తెలిపారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం


చిట్యాలలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి రూరల్: రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసమే సన్నబియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిట్యాలలో సన్నబియ్యం పంపిణీ ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామంలో 36, 37 రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సామాన్యులకు సంపన్నులకు సమాన భోజనం అందిచాలన్న ఉద్దేశంతో సన్నబియం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పాన్‌గల్: పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ గోవర్ధన్‌సాగర్ అన్నారు. శనివారం మండలంలోని మల్లాయిపల్లి, చింతకుంట, మాందాపూర్, రాయినిపల్లి, బుసిరెడ్డిపల్లి, దావాజిపల్లి గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అందుతాయన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత
మండలంలోని రాయినిపల్లిలో నలుగురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ అందజేశారు. గ్రామానికి చెందిన లావణ్యకు రూ.60 వేలు, శాంతయ్యకు రూ.32,500 ఈశ్వర్‌కు 20వేలు, పరంధాములుగౌడ్‌కు రూ.35వేలు, 000 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ ఉస్మాన్, పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, మాజీ జెడ్పీటీసీ రవికుమార్, రాముయాదవ్, తిరుపతయ్యసాగర్, బ్రహ్మయ్య, వాల్మీకినాయుడు, హేమాద్రి, కిరణ్‌సాగర్, యుగంధర్‌గౌడు,తహసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఆర్‌ఐ మహేష్, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

చుక్క నాగన్నకు ఘన నివాళి


స్తూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరజీవి చుక్క నాగన్న స్తూపం వద్ద ఆయన వర్ధంతిని నిర్వహించారు. శనివారం సీపీఎం నాయకులు ఎండీ జబ్బార్, పుట్ట ఆంజనేయులు పలువురి నాయకులతో కలిసి నాగన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సమరశీల నాయకుడిగా సీపీఎం పని చేశారని, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల పక్షాన ఉద్యమాలు నిర్మించారని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గంధం మదన్, బాలరాజు, రాములు, గంధం గట్టయ్య, రాబర్ట్, పుట్టయ్య, రమేష్, బీసన్న, రత్నయ్య, గట్టయ్య, రాములు, గంధం ఆంజనేయులు, బాలపీరు తదితరులు పాల్గొన్నారు.